**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ : 19.04.2018.**

# 'ధర్మపోరాట దీక్ష' సందర్భంగా ట్రాఫిక్ ఏర్పాట్లు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోరుతూ ది.20.04.2018న విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తలపెట్టనున్న ధర్మ పోరాట దీక్ష సందర్భంగా నగరంలోని వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు ఈ క్రింద సూచించిన ట్రాఫిక్ మళ్ళింపులు చర్యలు మరియు పార్కింగ్ ఏర్పాట్లు చేయడమైనది.

1) ది.20.04.2018న ఉదయం 6 గంటలకు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియాని వచ్చే వాహనాలు నగరంలో వివిధ ప్రాంతాల నుండి బయలుదేరి ఆర్.టి.ఏ. జంక్షన్ నుండి రెడ్‌సర్కిల్ మధ్య వారి వాహనాలు నిలుపుకుని, దీక్షకు విచ్చేసేవారు స్టేడియం వెస్ట్‌గేట్ నుండి లోనికి ప్రవేశించాలి. సదరు వాహనాలు అన్నీ కూడా రెడ్ సర్కిల్–శిఖామణి సెంటర్–మధుచౌక్–మదర్ థెరీసా బొమ్మ మీదుగా పార్కింగ్ ప్రదేశాలైన సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ గ్రౌండ్, సిద్ధార్థ అకాడమీ గ్రౌండ్, సిద్ధార్థ మేనేజ్‌మెంట్ గ్రౌండ్, గవర్నమెంట్ ఐ.టి.ఐ/పాలిటెక్నిక్ కళాశాల మరియు లయోలా కళాశాల గ్రౌండ్‌లో పార్కింగ్ చేయాలి. ఈ వాహనాలు తిరిగి వెళ్ళేటప్పుడు శిఖామణి సెంటర్–వాటర్ ట్యాంక్ రోడ్డులో స్టేడియం ఈస్ట్ గేట్ వద్ద సదరు వాహనాలలో వచ్చిన వారిని ఎక్కించుకుని గమ్యస్థానాలకు వెళ్ళాలి.

2) ది.20.04.2018న ఉదయం 10 గంటలకు సి.ఆర్.డి.ఏ. గుంటూరు జిల్లా నుండి విజయవాడ ఇంధిరాగాంధీ మున్సిపల్ స్టేడియంకు వచ్చే వాహనాలు వారధి–నేతాజీ బ్రిడ్జి–వెటర్నరీ జంక్షన్–ఆర్.టి.ఏ. జంక్షన్‌కు వచ్చి, ఆర్.టి.ఏ. జంక్షన్ నుండి రెడ్ సర్కిల్ మధ్య వారి వాహనాలు నిలుపుకుని, దీక్షకు వచ్చే వారు స్టేడియం వెస్ట్ గేట్ నుండి లోనికి ప్రవేశించాలి. సదరు వాహనాలు అన్నీ కూడా రెడ్ సర్కిల్–పుష్పాహోటల్ సెంటర్–సీతారామపురం జంక్షన్ (దీప్తి)–కొత్త వంతెన–ఫుడ్ జంక్షన్ మీదుగా బి.ఆర్.టి.ఎస్. రోడ్డులో ప్రవేశించి, బి.ఆర్.టి.ఎస్. రోడ్డులో పార్క్ చేయాలి. పై వాహనాలు తిరిగి వెళ్ళేటప్పుడు బి.ఆర్.టి.ఎస్. రోడ్డు–పడవలరేవు–చుట్టుగుంట–విశాలాంధ్ర రోడ్డు–శిఖామణి సెంటర్–వాటర్ ట్యాంక్ రోడ్డులో స్టేడియం ఈస్ట్ గేట్ వద్ద సదరు వాహనాలలో వచ్చిన వారిని ఎక్కించుకుని గమ్యస్థానాలకు వెళ్ళాలి.

3) ది.20.04.2018న మధ్యాహ్నం 1.30 గంటలకు గుంటూరు జిల్లా నుండి విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంకు వచ్చే వాహనాలు వారధి–నేతాజీ బ్రిడ్జి–వెటర్నరీ జంక్షన్–ఆర్.టి.ఏ. జంక్షన్‌కు వచ్చి, ఆర్.టి.ఏ. జంక్షన్ నుండి రెడ్ సర్కిల్ మధ్య వారి వాహనాలు నిలుపుకుని దీక్షకు వచ్చే వారు స్టేడియం వెస్ట్ గేట్ నుండి లోనికి ప్రవేశించాలి. సదరు వాహనాలు అన్నీ కూడా రెడ్ సర్కిల్ మీదుగా పి.డబ్ల్యూ.డి. గ్రౌండ్ నందు (స్టేట్ గెస్ట్‌హౌస్ వైపు), పి.డబ్ల్యూ.డి. గ్రౌండ్ నందు (రైతుబజార్ ప్రక్కన) ఆలిండియా రేడియో రోడ్డు, కృష్ణలంక ఫీడర్ రోడ్డు (గీతానగర్ కట్ట వద్ద) పార్కింగ్ చేసుకోవాలి. ఆ వాహనాలు అన్నీ కూడా తిరిగి వెళ్ళేటప్పుడు రెడ్ సర్కిల్–శిఖామణి సెంటర్–వాటర్ ట్యాంక్ రోడ్డులో స్టేడియం ఈస్ట్ గేట్ వద్ద సదరు వాహనాలలో వచ్చిన వారిని ఎక్కించుకుని గమ్య స్థానాలకు చేరుకోవాలి.

***(మిగతా 2వ పేజీలో ...)***

4) ది.20.04.2018న సాయంత్రం 4 గంటలకు కృష్ణాజిల్లా వివిధ ప్రాంతాల నుండి విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంకు వచ్చే వాహనాలు బెంజ్‌సర్కిల్-ఆర్.టి.ఏ. జంక్షన్ మరియు పి.సి.ఆర్.-ఆర్.టి.ఏ. జంక్షన్‌కు చేరుకుని స్టేడియం వెస్ట్ గేట్ వద్ద వారి వాహనాలు నిలుపుకుని దీక్షకు వచ్చే వారు స్టేడియం వెస్ట్ గేట్ నుండి లోనికి ప్రవేశించాలి. సదరు వాహనాలు అన్నీ కూడా రెడ్ సర్కిల్-పుష్పాహోటల్ సెంటర్-సీతారామపురం జంక్షన్ (దీప్తి)-కొత్త వంతెన-ఫుడ్ జంక్షన్ మీదుగా బి.ఆర్.టి.ఎస్. రోడ్డులోనికి ప్రవేశించి, బి.ఆర్.టి.ఎస్. సెంటర్‌లో పార్కింగ్ చేసుకోవాలి. పై వాహనాలు తిరిగి వెళ్ళేటప్పుడు బి.ఆర్.టి.ఎస్. రోడ్డు-పడవలరేవు-చుట్టుగుంట-విశాలాంధ్ర రోడ్డు-శిఖామణి సెంటర్-వాటర్ ట్యాంక్ రోడ్డులో స్టేడియం ఈస్ట్ గేట్ వద్ద సదరు వాహనాలలో వచ్చిన వారిని ఎక్కించుకుని గమ్య స్థానాలకు చేరుకోవాలి.

5) ది.20.04.2018న సాయంత్రం 4 గంటలకు ఉద్యోగస్తులు మరియు ఇతర సంఘాల నుండి వచ్చే వాహనాలు బెంజ్‌సర్కిల్-ఆర్.టి.ఏ. జంక్షన్ మరియు పి.సి.ఆర్.-ఆర్.టి.ఏ. జంక్షన్‌కు చేరుకుని స్టేడియం వెస్ట్ గేట్ వద్ద-వారి వాహనాలను నిలుపుకుని, దీక్షకు వచ్చే వారు స్టేడియం వెస్ట్‌గేట్ నుండి లోనికి ప్రవేశించాలి. సదరు వాహనాలు అన్నీ కూడా రెడ్‌సర్కిల్ మీదుగా బి.డబ్ల్యూ.డి. గ్రౌండ్ నందు (స్టేట్ గెస్ట్‌హౌస్ వైపు), పి.డబ్ల్యూ.డి. గ్రౌండ్ నందు (రైతుబజార్ ప్రక్కన) ఆలిండియా రోడ్డు, కృష్ణలంక ఫీడర్ రోడ్డు (గీతానగర్ కట్ట వద్ద) పార్కింగ్ చేసుకోవాలి. ఆ వాహనాలు అన్నీ కూడా తిరిగి వెళ్ళేటప్పుడు రెడ్‌సర్కిల్-శిఖామణి సెంటర్-వాటర్‌ట్యాంక్ రోడ్డులో స్టేడియం ఈస్ట్ గేట్ వద్ద సదరు వాహనాలలో వచ్చిన వారిని ఎక్కించుకుని గమ్యస్థానాలకు చేరుకోవాలి.

**పోలీస్ కమీషనర్**

**విజయవాడ సిటీ**